తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
పేజీలు : 08
బుధవారం
08 మే 2024
Follow :

స్థిరాస్తి లావాదేవీల విషయంలో వాటాల తగాదా

# పంపకంలో తేడాతో హత్య

- హసన్‌నగర్ కాంగ్రెస్ నాయకుడి హత్య కేసులో నిందితుడు అరెస్ట్
- వివరాలు వెల్లడించిన రాజేంద్రనగర్ డిసిపి చింతమనేని శ్రీనివాస్

**రాజేంద్రనగర్,మే7 (జనం సాక్షి) :** స్నేహితులుగా ఉంటూ స్థిరాస్తి లావాదేవీలలో వాటాల పంపకం విషయం తలెత్తడంతో ఈర్ష పెంచుకొని హత్య చేసిన కేసులో సైబరాబాద్ పోలీసులు నిందుతున్ని అరెస్టు చేసి అతని వద్ద ఉన్న మోటార్ సైకిల్ పదునైన కత్తిని స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం రాజేంద్రనగర్ డిసిపి చింతమనేని శ్రీనివాస్ మీడియా సమావేశం లో మాట్లాడుతూ అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మే 4న రాత్రి ఇంద్ర నగర్ బస్టాప్ వద్ద ఇందిరా నగర్ కు చెందిన మరణించిన మహ్మద్ మక్బూల్ (60), నిందితుడు అంజద్ ఖాన్ న్ను (40) సైబరాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకొని అరెస్టు చేశారు.ఈ హత్య 04-05-2024న అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హసన్ నగర్ ఇంద్ర నగర్ బస్ స్టాప్ వద్ద జరిగిన "హత్య" కేసు, ఇందులో నిందితులు, మృతులు ఒకే ప్రాంతంలో నివసిస్తున్నారు. సంపాదించిన డబ్బును పంచుకోవడం వల్ల జరిగింది. రియల్ ఎస్టేట్ వ్యాపారంపై వివాదాలు తలెత్తాయి నిందితులు మరణించిన మక్బూల్ ను అంతమొందించడానికి పథకం వేశారు. మక్బూల్ అహ్మద్, అతని స్నేహితులు. మృతుడు అతని స్నేహితులు ఎన్.మనోజ్‌కుమార్, అబ్రార్ షరీఫ్, నిందితుడు అమ్జాద్‌లు హసన్ నగర్, రాజేంద్రనగర్‌కు చెందిన స్నేహితులు. వారు వివిధ ప్రదేశాలలో భూములను విక్రయించారు. అయితే మృతులు ఎన్.మనోజ్ కుమార్, అబ్రార్ షరీఫ్ నిందితులకు సరైన వాటా ఇవ్వలేదు, నిందితులు అనేక అభ్యర్థనలు చేసినప్పటికీ వారు నిందితులకు వాటా ఇవ్వలేదు, విషయం నుండి తప్పించుకున్నారు. ఏదో ఒక సాకుతో నిందితులు మళ్లీ మళ్లీ డబ్బు అడిగారు, వారు నిందితులను అవమానించారు. దీంతో నిందితుడు మరణించిన వారి వైఖరితో విసిగిపోయి అతని




స్నేహితులు అబ్రార్ షరీఫ్ మనోజ్ కుమార్ వారిని తొలగించాలని నిర్ణయించుకున్నారు. ఈ ఘటనకు మూడు రోజుల ముందు నుంచి నిందితుడు తన వద్దకు వచ్చిన వారిని అంతమొందించాలనే ఉద్దేశంతో తన యాక్టివా స్కూటీలో కత్తిని పెట్టుకుని అవకాశం కోసం ఎదురుచూశాడు, 04-05-2024 న నిందితుడు ఇందిరా నగర్ బస్టాప్, హసన్ నగర్, రాజేంద్రనగర్‌లో కాంగ్రెస్ బహిరంగ సభ జరుగుతోందని, అందులో మృతుడు అతని స్నేహితులు, ఇతరులు గుమిగూడుతున్నారని నిందితుడు తెలుసుకున్నాడు, ఆపై నిందితుడు అంజద్ ఖాన్ మద్యం సేవించి సంఘటనా స్థలానికి వెళ్లాడు. ద్విచక్రవాహనంపై కత్తితో దాడి చేసి, మృతుడు, అతని స్నేహితులు ఉండటాన్ని గమనించి, నిందితుడు మక్బుల్ పై వెనుక నుంచి వచ్చి కత్తితో గొంతుపై దాడి చేశాడు.పక్కనే ఉన్న మనోజ్‌కుమార్‌పై కత్తితో దాడి చేసి తీవ్రగాయాలు చేయడంతో వెంటనే వారిని చికిత్స నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అంతలోనే చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎన్నికల బిజీ షెడ్యూల్లో కేసును చేదించినందుకు సైబరాబాద్ సిపి అవినాష్ మహంతి, ఏ సి పి టి .శ్రీనివాస్ అత్తాపూర్ ఇన్స్పెక్టర్ జి. వెంకట్రామి రెడ్డి బృందం ని అభినందించిన రాజేంద్రనగర్ ఏసిపి ప్రోత్సహించి రివార్డులు అందజేశారు.

# మళ్లీ తెలంగాణలో రాజకార్ల పాలన

**4 నెలల్లో 4 దిక్కుల దాడులు పెరిగాయి**
**ఎస్టీ యువకుడిపై పాతబస్తీ మూక**
**దాడిపై అందెల శ్రీరాములు ఆగ్రహం**
**నిమ్స్ ఆస్పత్రిలో బాధితుడికి పరామర్శ**



**హైదరాబాద్, 7 మే (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 4 నెలల్లోనే తెలంగాణ వ్యాప్తంగా ఓ వర్గం హిందూవులపై దాడులకు దిగుతున్నారని మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్ చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మొన్న బీఎన్ రెడ్డి సాగర్ కాంప్లెక్స్ వద్ద పండ్లు అమ్మే పాతబస్తీకి చెందిన గంజాయి మూక దాడిలో తీవ్రంగా గాయపడిన గుర్రంగూడకు చెందిన సబావత్ రాజు నాయక్ ను నిమ్స్ ఆస్పత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీరాములు అందెల మాట్లాడుతూ... మూక దాడిని తీవ్రంగా ఖండించారు. ఓ వర్గం ఆటవిక చర్యలకు పాల్పడుతున్నా.. కాంగ్రెస్ ప్రభుత్వం శాంతిభద్రతలను కాపాడటం లేదని ఆరోపించారు. దేశంలో కాంగ్రెస్ పాలిత ప్రాంతాల్లో మతోన్మాదులు రెచ్చిపోతున్నారని.... అందుకు నిదర్శనమే మొన్న కర్ణాటకలో విద్యార్థిని హత్య అన్నారు. రేవంత్ బాబా వచ్చాక... ఉప్పల్ చంగి చర్లలో హెూళీ వేడుకల్లో దేవుడి పాటలు పెట్టుకున్న మహిళలు, గర్భిణులు, చిన్నారులపై మైనార్టీ వర్గం చేసిన దాడులను అందెల శ్రీరాములు గుర్తు చేశారు. మంచిర్యాలలో హనుమాన్ మాలధారణలో ఉన్న చిన్నారిని బడిలోకి రానివ్వలేదన్నారు. ఇలా కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చాక నాటి బీఆర్ఎస్, రాజకార్ల పాలనను కొనసాగిస్తున్నాయని మండిపడ్డారు. హిందూవులంతా తిరగబడి అల్లరి మూక లను తరమి కొడతామని హెచ్చరించారు శ్రీరాములు యాదవ్. బాధిత రాజు కుటుంబ సభ్యులు, తల్లిదండ్రులను ఓదార్చారు. అండగా ఉంటామని హామీ ఇచ్చారు అందెల. ప్రభుత్వం రాజు కుటుంబానికి ఆర్థిక సహాయం, ఆస్పత్రి ఖర్చులు భరించాలని శ్రీరాములు యాదవ్ డిమాండ్ చేశారు. నిమ్స్ ఆస్పత్రిలో పరామర్శించిన వారిలో బడంగ్ పేట కార్పొరేషన్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి, గుర్రంగూడ కార్పొరేటర్ గడ్డం లక్ష్మారెడ్డి సహా బాధితుడి బంధువులు ఉన్నారు.


# ప్రజలందరి గుండెల్లో మోడీ : కొండా సంగీతారెడ్డి



**వికారాబాద్ (జనంసాక్షి) :** దేశంలోని ప్రతి ఒక్కరి గుండెల్లో నరేంద్ర మోడీ నిలిచిపోయారన్నారు చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారి సతీమణి కొండా సంగీత రెడ్డి. మంగళవారం ఉదయం వికారాబాద్ పట్టణంలోని ఓల్డ్ గంజ్ ప్రాంతంలో తన భర్త గెలుపుని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా సంగీత రెడ్డి కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను వారికి వివరించారు. దేశాన్ని ఆర్థికంగా ముందుకు తీసుకుపోతున్న నరేంద్ర మోడీ గారిని మూడవ సారి ప్రధానిని చేయాలని పిలుపునిచ్చారు. అటు నరేంద్ర మోడీ ఇటు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఇలాంటి అవినీతి ఆరోపణలు లేకుండా క్లీన్ ఇమేజ్ ఉన్న నాయకులని అలాంటి వారే నిస్వార్థంతో ప్రజాసేవ చేస్తారని ఆమె తెలిపారు. మే 13న ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా తరలి వచ్చి పోలింగ్ లో పాల్గొనాలని కోరారు. మీ అమూల్యమైన ఓటును కమలం పువ్వు గుర్తుపై వేసి రెండు లక్షల ఓట్ల భారీ మెజార్టీతో కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించాలని సంగీతారెడ్డి కోరారు. ఇంటింటి ప్రచారంలో వికారాబాద్ జిల్లాకు చెందిన భారతీయ మహిళా మోర్చా నాయకురాళ్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చేవెళ్లలో ఈదురుగాలులతో భారీ వర్షాలు

**చేవెళ్ల, మే 07 (జనంసాక్షి) :** చేవెళ్ల మండల కేంద్రంలో ఈదురుగాలుల ఉరుములతో కూడిన భారీ వర్షాలు కురిసాయి. వివిధ కాలనీలో చెట్లు కొమ్మలు విరిగి పోవడం విద్యుత్ అంతరాయం కలిగింది. హైదరాబాద్ వెళ్లే మార్గంలో బీజాపూర్ రహదారిపై ముడిమ్యాల కంచె ప్రాంతంలో రెండు చోట్ల, కందవాడ, కేసారం గేటు దగ్గర ఈదురు గాలుల వర్షానికి మర్రిచెట్లు పడిపోయాయి. హైదరాబాద్ నుండి చేవెళ్లకు వస్తున్న చంటి మరియు అతని స్నేహితులు కలిసి రోడ్డుకు అడ్డంగా పడిపోయిన చెట్టు కొమ్మలను తొలగించి వెళ్లే వాహనదారులకు ట్రాఫిక్ జామ్ కాకుండా చేశారు.



# కొండా విశ్వేశ్వర్ రెడ్డి సమక్షంలో బిజెపిలోకి చేరికలు



**ఖైరతాబాద్ (జనంసాక్షి) :** ఎన్నికల తేదీ దగ్గర పడుతున్న కొద్దీ భారతీయ జనతా పార్టీలోకి ఇతర పార్టీలను మంచి వలసలు జోరుగా సాగుతున్నాయి. మంగళవారం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన 6వ డివిజన్ కార్పొరేటర్ మమత ప్రవీణ్ తన అనుచరులతో కలిసి బిజెపిలో చేరారు. వారికి చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంలో కాషాయ కండువాలు కప్పి భారతీయ జనతా పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. మరోవైపు చేవెళ్ల నియోజకవర్గం పాల్గుట్ట గ్రామానికి చెందిన సుమారు వంద మంది కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలు బిజెపి సీనియర్ నాయకులు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరగా వారికి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారు సాదర స్వాగతం పలికారు.

# గడీల పాలన కాదు.. కాంగ్రెస్ పాలన చూడండి

- కాంగ్రెస్ మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్
- ములుగు నుంచి వర్గల్ వరకు భారీ ర్యాలీ, రోడ్ షో
- ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు
- సిద్దిపేట ఇన్చార్జి నర్సారెడ్డి, ఎలక్షన్ కోఆర్డినేటర్ సురేందర్ ముదిరాజ్, ఆంక్ష, ఎలక్షన్ రెడ్డి హాజరు





**పటాన్చెరు/వర్గల్ (జనంసాక్షి)**

గజ్వేల్ నియోజకవర్గం వర్గల్ మండలంలో మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు నిర్వహించిన ఎన్నికల ప్రచారం దుమ్ము రేపింది. ములుగు నుంచి వర్గల్ మండలానికి చేరుకున్న ఎంపీ అభ్యర్థి నీలం మధు ప్రచారానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. అలాగే మండలం కేంద్రంలోని పలు సెంటర్ల మీదుగా బైకులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రచార రథంలో సిద్దిపేట జిల్లా ఇన్చార్జి తూముకుంట నర్సారెడ్డితో కలిసి ఎంపీ అభ్యర్థి నీలం మధు వివాదం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని అభ్యర్థించారు. ఎలక్షన్ ఇంచార్జ్ సురేందర్ ముదిరాజ్, ఆంక్ష, రాజశేఖర్ రెడ్డి, ఎలక్షన్ రెడ్డి, భూమన్న, ప్రభు, ప్రదీప్, సందీప్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**గడిల పాలన కాదు.. కాంగ్రెస్ పాలన చూడండి : నీలం**

గతంలో గడిల పాలనను చూశారు.. ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పాలనను చూడండి అని మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు అన్నారు. గత పాలనలో స్వేచ్ఛ లేకుండా పోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా పాలన కొనసాగుతుందని పేర్కొన్నారు.

ప్రచారంలో భాగంగా వర్గల్ కార్నర్ మీటింగ్‌లో ఎంపీ అభ్యర్థి నీలం మధు మాట్లాడుతూ..ఈ దేశంలో పేదల కోసం ఆలోచించేది ఏకైకంగా కాంగ్రెస్ పార్టీయేనని మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు అన్నారు. పేదల పక్షాన కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా నిలబడుతుందని చెప్పారు. గత పాలకులు ఈ పదేళ్లలో కనీసం భూములు, రేషన్ కార్డులైనా ఇచ్చారా? అని ప్రశ్నించారు. బిజెపి ఆదాని అంబానీలో కోసం పనిచేస్తుందని విమర్శించారు. దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి రాగానే యువతకు లక్షలాది ఉద్యోగాలు కాంగ్రెస్ పార్టీ ఇస్తుందని చెప్పారు. తనను ఎంపీ అభ్యర్థిగా గెలిపిస్తే మెదక్ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**నీలం మధును గెలిపించాలి : తూముకుంట నర్సారెడ్డి**

బీసీ సామాజిక వర్గానికి చెందిన యువనేత మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధును భారీ మెజారిటీతో గెలిపించాలని సిద్దిపేట జిల్లా ఇన్చార్జి తూముకుంట నర్సారెడ్డి అన్నారు. వర్గల్ కార్నర్ మీటింగ్ లో ఆయన మాట్లాడారు. కార్యకర్తల బాగు కోసం పనిచేస్తానని చెప్పారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో నీలం మధు గెలుపు కోసం కార్యకర్తలంతా శ్రమించాలని సూచించారు. ఈ పార్లమెంట్ ఎన్నికలలో కష్టపడిన కార్యకర్తలకు భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు.





## ఈటల రాజేందర్‌కు ఓటువేసి గెలిపించాలి

### కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి

**ఎల్బీనగర్ మే 7 (జనంసాక్షి) :** భారతమాత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ని మూడోసారి ప్రధాని చెయ్యాలానే సంకల్పంతో మల్కాజ్గిరి పార్లిమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ కి ఓటు వైయాలని హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి , ప్రతి రోజు డివిజన్ లోని గడప గడపకు తిరుగుతూ భారతీయ జనతా పార్టీ కమలం పువ్వు గుర్తుకే ఓటు వైయాలని తెలపడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో భాగంగా నేడు డివిజన్ లోని శారదా నగర్ లో ప్రచారం కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది..ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పాలకమండలి ఎటువంటి మచ్చ లేకుండా పరిపాలిస్తుందని, దేశంలో ఎన్నో సంస్కరణలకు పెద్దపీట వేయడం జరిగిందని, ఎన్నో ఏళ్ల తరబడి మగ్గుతున్న 370 ఆర్టికల్, అయోధ్య రామమందిర నిర్మాణం, అన్ని వర్గాల ప్రజలకు సరైన పాలన, ప్రపంచ దేశాలు సైతం గౌరవింపబడే మార్పు దేశ ప్రధాని నరేంద్ర మోడీ తెచ్చారని అన్నారు. మళ్లీ భారత దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ ని చేయడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని వారు తెలిపారు, అదేవిధంగా మల్కాజ్గిరి బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ అత్యంత భారీ మెజారిటీతో గెలవడం ఖాయం అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు , కార్యకర్తలు బూత్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## 17న శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆరాధన మహోత్సవం

### అడహక్ కమిటీ చైర్మన్‌గా కౌలే జగన్నాథం ఎంపిక

**ఎల్బీనగర్ మే 7 (జనంసాక్షి) :** కోఠి లోని బీసీ సాధికారత భవనంలో ఏర్పాటు చేసిన శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆరాధన ఉత్సవాన్ని ఈనెల 17వ తేదీ నాడు ఉప్పల్ భగాయతులోని విశ్వకర్మ ఆత్మగౌరవ భవన నిర్మాణ ప్రాంగణంలో నిర్వహించాలని కమిటీ సభ్యులు నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి విశ్వకర్మ విశ్వబ్రాహ్మణుల వివిధ సంఘ నాయకుల సలహాలు సూచనలు కూడా తీసుకోవాలని వారిని కూడా ఈ గౌరవప్రదమైన కమిటీలో బాధ్యులను చేయాలని తీర్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సమావేశానికి విచ్చేసిన విశ్వకర్మలంతా కలిసి శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆరాధన ఉత్సవ ఆరాధన అడహక్ కమిటీ చైర్మన్ గా కౌలే జగన్నాథంని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. తుది కమిటీని త్వరలో ఎన్నుకోవడం జరుగుతుంది. ఈ సమావేశంలో పాల్గొన్న విశ్వకర్మ సభ్యులు మునిగంటి బ్రహ్మచారి గారు కమ్మరి మహేష్,కాసోజు శ్రీనివాసాచారి, చేరాలా జలంధరాచారి, కనపర్తి లక్ష్మయ్య, బసవోజు విద్యానందాచారి, మడుపోజు లక్ష్మీనారాయణ చారి, బొడ్డుపల్లి మాధవ్ చారి గారు ఇందిరాల అశ్విని,కౌలే అభిషేక్,సుంకోజు లింగాచారి, తల్లోజు చెన్నయ్య ఆచారి, ఆవంచ మురళి,శ్రీపాద నరేష్ చారి వడ్ల అరుణ.మోహన్ కుమార్ శర్మ పాల్గొనడం జరిగింది.



# డిగ్రీకళాశాలలో విద్యను అభ్యసించిన రోజులు ఎంతో విలువైనవి

**14సంవత్సరాల అనంతరం విద్యార్థిని విద్యార్థులు కలుసుకోవడం సంతోషకరం**
**ఘనంగా డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**
**పీపుల్స్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ఉత్తమ్ చంద్**

**తాండూరు మే 7(జనంసాక్షి)**



డిగ్రీకళాశాలలో విద్యను అభ్యసించిన రోజులు ఎంతో విలువైనవని పీపుల్స్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ఉత్తమ్ చంద్ పేర్కొన్నారు. మంగళవారం తాండూరు పట్టణంలోని దుర్గా గ్రాండ్ హోటల్ లో పీపుల్స్ డిగ్రీ కళాశాల .2007-10సంవత్సరానికి గాను పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మదురాను భూతులను పంచుకున్నారు. గడిచిన 14సంవత్సరాల అనంతరం ఒకరిని ఒకరు కలుసుకోవడంతో మధురానుభూతులను గుర్తు చేసుకున్నారు. డిగ్రీ కళాశాలలో మూడు సంవత్సరాలు చదువుకున్న రోజులను పంచుకున్నారు. ఒకరిని ఒకరు కలుసుకొని వారి వారి కుటుంబాల పరిస్థితుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ డిగ్రీ కళాశాలలో విద్యను అభ్యసించిన రోజుల్లో గత స్మృతులను నెమరు చేసుకున్నారు. కళాశాల స్థాయి విద్యను అభ్యసించిన రోజులు ఎంతో విలువైన రోజులని ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు తమ మనోభావాలను వ్యక్తపరిచారు. 14 సంవత్సరాల తర్వాత పీపుల్స్ డిగ్రీ కళాశాలలో తమ విద్యార్థులను తోటి ఉపాధ్యాయులను కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీపుల్స్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ సెక్రెటరీ ఉత్తమ్ చంద్ హాజరై మాట్లాడుతూ భవిష్యత్తుకు తొలిమెట్టు డిగ్రీ కళాశాలతోనే ప్రారంభం అవుతుందని తెలిపారు. సమాజంలో విద్యతోనే విలువలు లభిస్తాయని సూచించారు. విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఎంతో ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పేదలకు అండ

- **పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి**
- **కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త**



**హైదరాబాద్ మే 07 (జనంసాక్షి)**

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్కాజ్ గిరి పార్లమెంట్ పరిధిలోని ఎల్బీనగర్ నియోజకవర్గం కొత్త పేట డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ పరిసర ప్రాంతాల్లో ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మధు యాష్కీ గౌడ్ తో కలిసి ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 13న అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని చేతి గుర్తు మీద ఓటు వేసి మల్కాజ్ గిరి ఎంపీగా ఆడబిడ్డ పట్నం సునీత మహేందర్ ని భారీ మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను కోరారు. అదేవిధంగా 6 గ్యారంటీలను తప్పక నెరవేరుస్తామని 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఫ్రీ బస్ అదే విధంగా 200 యూనిట్ల వరకు ఫ్రీ విద్యుత్ 10 లక్షల ఆరోగ్య భీమా అమలు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మల్ రెడ్డి రామ్ రెడ్డి, ప్రకాశ్ గౌడ్, రామ్ మోహన్ రావు, కిషోర్, ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పర్యావరణ ప్రేమికుడు రవీందర్ ముదిరాజును అభినందించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు

**కుత్బుల్లాపూర్ మే 7 (జనం సాక్షి)**



ప్రతినిత్యం పర్యావరణ పరిరక్షణ కోసం తపిస్తూ నిత్యం ప్రజాసేవ ధ్యేయంగా పనిచేస్తూ ప్రజలను చైతన్యవంతులను చేస్తున్న పర్యావరణ పరిరక్షకుడు క్లౌ రవీందర్ ముదిరాజ్ సేవలను ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానందలో కొనియాడారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ ఎమ్మెల్యేలు రవీందర్ ముదిరాజును కలిసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పచ్చదనం పరిశుభ్రత, నీటి పరిరక్షణ, విద్యాసంస్థలో ఈతను భాగం చేయాలని లాంటి పలు అంశాలపై రవీంద్ర ముదిరాజ్ చేస్తున్న ప్రచారం ,పోరాటం యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది అన్నారు. ఈ సందర్భంగా రవీందర్ ముదిరాజును వారు సన్మానించారు.

## చేరికలతో మండలంలో జోరు అందుకున్న బిఆర్ఎస్ పార్టీ

**దౌల్తాబాద్ ఏప్రిల్, 07(జనం సాక్షి):**



దౌల్తాబాద్ మండలంలోని బలంపేట్ గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి 30 మంది కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోనికి వచ్చిన నేతలు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఐదు నెలలు అవుతున్న అమలుకాని 6 గ్యారంటీ లు ఇచ్చి సామాన్య ప్రజలను మోసం చేస్తుందన్న ఉద్దేశంతో నేడు కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సేరి రాంరెడ్డి మరియు గుర్రం మళ్ళప్ప, ఎండీ అజీమ్ మౌలానా,టీ శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీలో చేరమన్నారు. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దూది వీరేందర్, జడ్పిటిసి కోట్ల మైపాల్ , ఆధ్వర్యంలో బలంపేట్ నూతన గ్రామ అధ్యక్షుడిగా జంగం శివకుమార్ ని మరియు ఉపాధ్యక్షుడిగా శ్రీకాంత్ గౌడ్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కోట్ల మైపాల్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బిములు,దుది వీరేందర్, వెంకటరములు, దస్తప్ప కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ అమలుకానీ హామీలతో ప్రజలకు మైసం

**బిఆర్ఎస్ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు**
**జడ్పీటీసీ ప్రమోదిని దేవి**

**తాండూరు మే 7 (జనం సాక్షి)**

కాంగ్రెస్ పార్టీ అమలుకానీ హామీలతో ప్రజలకు మైసం చేసిందని జడ్పీటీసీ ప్రమోదిని దేవి పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జడ్పీటీసీ ప్రమోదిని మంగళవారం తాండూరు మున్సిపల్ పరిధిలోని తెలుగుగడ్డ ప్రాంతంలో ఇంటి ఇంటికి ప్రచారంలో పాల్గొని కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలు ఇచ్చి అమలు చేయకుండా మోసం చేసిందన్నారు. బిఆర్ఎస్ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ శోభా రాణి, మహిళా కన్వీనర్ శకుంతల, నాయకులు గుండప్ప, ఎర్రం శ్రీధర్, సంజీవ్, ఇబ్రహీం, ఈశ్వర్ తదితరులున్నారు.



## పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలిపించాలి

**కార్పొరేటర్ సుజాత నాయక్**

**ఎల్బీనగర్, మే 7 (జనం సాక్షి)**

హస్తినాపురం డివిజన్ రోషన్ దౌల సమస్య శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు స్థానిక కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ తెలిపారు. మంగళవారం మల్కాజ్గిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం రోషన్ దౌలా, విజయ దుర్గ కాలనీ ,వివేకానంద నగర్, సూర్య టౌన్షిప్ లలో నాయకులు కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోషన్ దౌలవాసులు అనేక సంవత్సరాలుగా సమస్యలను ఎదుర్కొంటూ జీవనం సాగిస్తున్నారని వారికి శాశ్వత పరిష్కారం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పన కృషి చేస్తున్నట్లు తెలిపారు .చెయ్యి గుర్తుకు ఓటు వేసి పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు దేంది శశిధర్ రెడ్డి, దేరంగుల కృష్ణ, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మమత మల్లేష్, కంచి విష్ణు, దర్గా శీను ,రాజు గౌడ్ ,సతీష్ గౌడ్ మేడి మహేష్ ,పోగుల నరసింహ ,మంద బలరాం, జాకీర్ ,కార్తీక్ నాయక్, రఘునాయక్ తో పాటు కాలనీవాసులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శామీర్ పేట్‌లో రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్నదానం

**శామీర్ పేట మే 07 (జనంసాక్షి ) :**



శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్నదానం నిర్వ హించారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. శామీర్ పేట గ్రామానికి చెందిన గుల్యగారి బాలరాజ్ గౌడ్- అమృత దంపతులు, వారి కుటుంబ సభ్యులు, శామీర్ పేట గ్రామానికి చెందిన దేవి శివ వరప్రసాద్ జన్మదినం సందర్భంగా ధోనే పూడి అర్జున్ రావు- సత్యవతి దంపతులు, వారి కుటుంబ సభ్యులు, అర్కేలగూడెం కు చెందిన కార్తీక్ గౌడ్ జన్మదినం సందర్భంగా రాంపల్లి గణేష్ గౌడ్- నాగమణి దంపతులు వారి కుటుంబ సభ్యులు అన్నదానం చేపట్టారు. వివిధ గ్రామాల భక్తులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

